మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 161 | మంగళవారం, 04 నవంబర్ 2025



# బురద దారిలో బండిపై వెళ్లి..

## రైతులకు భరోసా ఇచ్చిన కలెక్టర్

- కొడకండ్ల, పాలకుర్తి మండలంలో కలెక్టర్ పర్యటన
- దెబ్బతిన్న ప్రతి పంటను సర్వే చేయాలి
- పక్కగా పంట నష్టం నమోదు
- రైతులు అధైర్య పడొద్దు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

2

మొంథా తుఫాన్ వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షా లకి దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కొడకండ్ల మండలం నర్సింగ పురం, ఏడు నూతల, పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో దెబ్బతిన్న వరి, పత్తి, టమాట పంటలను కలెక్టర్ పరిశీలించారు. పంటల వద్దకు వెళ్లేందుకు దారి సరిగా లేకపోవడంతో కలెక్టర్ తన వాహనాన్ని రోడ్డుపైనే ఉంచి.. బుర దారిలో బైక్‌పై వెళ్లి మరీ పరిశీలించారు.

- మన చౌరాస్తా, జనగామ



3 లో

# జనగామలో వినూత్న నిరసన

- గాడిదకు మంత్రుల ఫొటోలు అంటించి ఊరేగింపు
- అడ్డుకున్న పోలీసులు

జనగామ పట్టణంలో చీటకొడూరు, గానుగుపహాడ్ బ్రిడ్జి సాధన సమితి సభ్యులు సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. రెండు సంవత్సరాల కింద భారీ వర్షా లతో కూలిపోయిన చీటకోడూరు, గానుగుపహాడ్ గ్రామాల వంతెనల నిర్మాణంపై అధికారులు, మంత్రులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో చీటకోడూరు, గానుగపాడు గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ ఓ గాడిదకు మంత్రుల ఫొటోలను అంటించి పట్టణంలో ఊరేగించారు.

- మన చౌరాస్తా, జనగామ



జనగామ–చీటకొడూరు

# రాకపోకలు బంద్..

- పూర్తిగా కొట్టుకుపోయిన చీటకొడూరు కాజ్‌వే...

4 లో

SRIRAMA TRANSPORT
TRUSTED GOODS CARRIER - ON TIME, EVERY TIME
Kemidi Ramesh
9849146698
OUR SERVICES
All Goods Vehicle
Mini Goods Carrier
24x7 Transport Service
House Shifting, Packers & Movers



# బురద దారిలో బండిపై వెళ్లి..

- కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో కలెక్టర్ పర్యటన
- దెబ్బతిన్న ప్రతి పంటను సర్వే చేయాలి
- పక్కాగా పంట నష్టం నమోదు
- రైతులు అధైర్య పడొద్దు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :**



మొంథా తుఫాన్ వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకి దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కొడకండ్ల మండలం నర్సింగ పురం, ఏడు నూతల, పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో దెబ్బతిన్న వరి, పత్తి, టమాట పంటలను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. పంటల వద్దకు వెళ్లేందుకు దారి సరిగా లేకపోవడంతో కలెక్టర్ తన వాహనాన్ని రోడ్డుపైనే ఉంచి.. బండిపై వెళ్లి మరీ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... నష్టపోయిన రైతులను ఆదుకునేలా క్షేత్రస్థాయి లో అధికారులు పని చేయాలన్నారు. వర్షాలకు దెబ్బ తిన్న పంటలను.. రైతు భరోసా అప్ ద్వారా పంట నష్ట నమోదును పక్కాగా చేయాలన్నారు. వీలైనంత త్వరగా పంట నష్టం నమోదు పూర్తి కా వలన్నారు. మళ్లీ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో కోతకి వచ్చిన దాన్యాన్ని త్వరగా కొనుగోలు కేం ద్రాలకి తరలించాలన్నారు. పూర్తిగా తడిచి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు కాకుండా.. నేరుగా బాయిల్డ్ మిల్లుకు తరలించా లని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. నర్సింగపురం గ్రామంలోని తిరుమల రైస్ మిల్లు ను కలెక్టర్ సందర్శించి ఎటువంటి తరుగు, కోత లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. చివరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి తేమ వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన రైస్ మిల్ లకు తరలించాలన్నారు. కార్యక్రమం లో జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి అంబికా సోని, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్టిపుల్ కౌన్సిల్ పీఆర్వోగా

# లయన్ కన్నా పరశురాములు



**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఎనిమిది లయన్స్ జిల్లాల కూటమి 320 మల్టిపుల్ కౌన్సిల్ పి. ఆర్. ఓ. గా పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాము లు నియమితులయ్యారు. ఈ మేరకు మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ టి. రాజేంద్ర ప్రసాద్ కన్నా కు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీస్ మల్టిపుల్ జిల్లా చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తు, సంస్థ ప్రతిష్ఠ ప్రాభవం పెరుగుదల విషయంలో సహకరిం చాలని కోరుతూ మెయిల్ ద్వారా నియమాక పత్రం పంపారు. తనకు మల్టిపుల్ పి ఆర్ ఓ బాధ్యతలు అప్పగించిన చైర్మన్ కు కన్నా కృతజ్ఞ తలు తెలిపారు. 2022-23 లో 320ఎఫ్ జిల్లా గవర్నర్ గా పని చేసి ఉత్తమ జిల్లా గవర్నర్ గా రాణించిన లయన్ కన్న పరశురాములు 1984 -85 లో లయన్స్ వసుదైక కుటుంబం లో చేరిన నాటి నుండి సంస్థ పురోభివృద్ధిలో భాగస్వామి గా ఎదిగారు. 1992 లో లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గా ఎన్నికైన నాటి నుండి మొదలైన నాయకత్వ ప్రస్థానం జోన్ చైర్మన్ గా, రీజియన్ చైర్మన్ గా, జిల్లా పి ఆర్. ఓ. గా విస్తరణ చైర్మన్ గా, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి గా పనిచేసి ప్రశంసలు అందుకున్నారు. జిల్లాలో ఏ బాధ్యత ఇచ్చినా పని చేస్తూ కన్నా అందరివాడు గా ఎదుగుతూ ఒదిగి ఉండి అందరి అభిమానం చూరగొని 2020 లో సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ గా ఎన్నికయ్యారు. తాను జిల్లా గవర్నర్ గా పని చేసిన 2022-23 లో 64 మంది క్లబ్ అధ్యక్షులు, వంద శాతం రీజియన్ చైర్మన్ లు జోన్ చైర్మన్ లు జిల్లా సెక్రటేరియట్ టీం సభ్యులు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎక్సెలెన్స్ అవార్డు పొందారు. ఎల్ సి ఐ ఎఫ్ నిధికి 46 వేల అమెరికన్ డాలర్ల విరాళాలు సేకరించి పంపారు. 9 నూతన క్లబ్ లు విస్తరించి 305 నిఖర మెంబర్షిప్ గ్రోత్ తో జిల్లాను పురోభి వృద్ధివైపు నడిపించిన నాయకుడని జిల్లాలో పేరు సముపార్జించారు. ఈ సందర్భంగా లయన్ కన్న పరశురాములు కు పలువురు నాయకులు శుభా కాంక్షలు తెలిపారు.



# జనగామ నుంచి ఐనాపూర్‌కు బస్సు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలం కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి జనగామ నుంచి బస్సును ప్రారంభించారు. ఐనాపూర్ గ్రామ ప్రజలు, విద్యార్థులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇక్కడి నుండి చేర్యాల, బచ్చన్నపేట, జనగాం వరకు వెళ్లే ఈ బస్సు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు అన్నారు. బస్సును ప్రారంభించిన వారిలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం బాలయ్య, మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, కాయిత మోహన్ రెడ్డి, కాగిత శ్రీనాథ్ రెడ్డి, అక్కేమ్ మల్లయ్య, కొత్త బాల్ రెడ్డి, ఏర్పుల కృష్ణ, దేవరాయ రాజలింగం, సున్నం కనకయ్య, జనగాం శ్రీకాంత్, బక్కి రాందాస్, మల్లం నరసింహులు, మల్లం రాములు పాల్గొన్నారు.

## సురేందర్‌కు మహాత్మ జ్యోతిబాపూలే

# నేషనల్ ఫెలోషిప్ అవార్డు



**భీమదేవరపల్లి, మన చౌరస్తా :** భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 41వ జాతీయ సదస్సు డిసెంబర్ 12, 13 తేదీలలో న్యూ ఢిల్లీలో జరగనున్నది. ఈ జాతీయ సదస్సు సందర్భంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు - 2025" కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ సామాజిక కార్యకర్త, బీసీ ఉద్యమ నాయకుడు మండల సురేందర్ పద్మ శాలిను ఎంపిక చేస్తున్నట్లు అకాడమీ జాతీయ అధ్యక్షుడు డా. ఏస్. సుమనాక్షర్ ప్రకటించారు. డిసెంబర్ 12న న్యూ ఢిల్లీలో ఈ అవార్డును ఘనంగా ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డు బహుజన హక్కుల పరిరక్షణ, సామాజిక మార్పు మరియు సామాజిక న్యాయం కోసం శ్రమిస్తున్న వారిని గుర్తించడానికి అకాడమీ ప్రతి సంవత్సరం అందజేస్తోంది. మండల సురేందర్ పద్మశాలి అనేక దశాబ్దాలుగా బహుజన, బీసీ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి సేవ చేస్తున్నాడు. సామాజిక న్యాయం సాధన కోసం గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తూ, వెనుకబడిన వర్గాల పురోగతి కోసం విభిన్న కార్యక్రమాలు చేపడుతున్నాడు. గ్రామీణ స్థాయి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం లో, బహుజన సంఘటనా బలోపేతంలో, విద్యా సామాజిక అవగాహన కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సందర్భంగా మండల సురేందర్ మాట్లాడుతూ "ఈ జాతీయ అవార్డు నాకు మరింత బాధ్యతను కల్పిస్తోంది. సమాజంలోని అసమానతలను తొలగించి, బహుజన సామాజిక విలువలను బలోపేతం చేస్తూ, ప్రజా హక్కుల రక్షణ కోసం మరింత శక్తివంతంగా పనిచేస్తాను. సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం నా కృషి నిరంతరం కొనసాగుతుంది" అని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన డాక్టర్ జితేందర్ మను, భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, దక్షిణ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీకి, అలాగే చిప్ప వెంకటేశ్వర్ల నేతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# చేవెళ్ల బస్సు ఘటన బాధాకరం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** చేవెళ్లలో బస్సు యాక్సిడెంట్ ఘటన చాలా బాధారమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు ఎన్నో ఆలోచనలతో తమ యొక్క ప్రయాణాన్ని మొదలుపెట్టి ఇలా రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా విషాదకరం అన్నారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు ఈ మధ్యకాలంలో చాలా ఎక్కువయ్యాయని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనలో గాయాల పాలైన వారికి నాణ్యమైన చికిత్స అందించాలని అలాగే మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు.




# జనగామలో వినూత్న నిరసన

- గాడిదకు మంత్రుల ఫొటోలు అంటించి ఊరేగింపు
- అడ్డుకున్న పోలీసులు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో సోమవారం చీటకొడూరు, గానుగుపహాడ్ బ్రిడ్జి సాధన సమితి వినూత్న నిరసన చేపట్టింది. రెండు సంవత్సరాల క్రితం భారీ వర్షాలతో కూలిపోయిన చీటకోడూరు, గానుగుపహాడ్ గ్రామాల వంతెనల నిర్మాణంపై అధికారులు, మంత్రులకు ఎన్ని సార్లు వినతి చేసుకున్నా పట్టించుకోకపోవడంతో చిటకోడూరు, గానుగపాడు గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ ఓ గాడిదకు మంత్రుల ఫొటోలను అంటించి పట్టణంలో ఊరేగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో భారీ వర్షాలకు జనగామ మండలం చిటకోడూరు, గానుగుపహాడ్ గ్రామాల వంతెనలు వరద నీటి ఉద్రితికి కొట్టుకుపోగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసింది. పనులు ప్రారంభం అయిన కొన్ని రోజులకే అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోయాయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామస్థులు ఎన్ని సార్లు మంత్రులు, అధికారులను వేడుకున్నా.. తాత్కాలిక వంతెన నిర్మించారే తప్ప నిధులు విడుదల చేయలేదు. జనగామ - హుస్నాబాద్ రహదారి కావడంతో గానుగపహాడ్ వద్ద పలుమార్లు భారీ ప్రమాదాలు జరిగాయి. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైతం బ్రిడ్జి నిర్మాణం కోసం 8 మంది మంత్రులను



సంప్రదించినా ఫలితం లేకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు సోమవారం ఓ గాడిదకు మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క ఫొటోలను అంటించి పట్టణంలో ఊరేగించి వినూత్న రీతిలో నిరసన తెలిపేందుకు పూనుకోవడంతో పోలీసులు వారి అడ్డుకున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగి శిర్షాసనం వేసి నిరసన తెలిపారు, ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తెగిపోయిన గానుగుపహాడ్, చీటకోడూరు గ్రామాల వంతెనల నిర్మాణం చేపట్టాలని గత రెండు సంవత్సరాలుగా పలువురు మంత్రులకు, అధికారులకు వేడుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించాలని కోరారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, ఉపాధ్యక్షుడు బాల్నే ఉమాపతి గౌడ్, గుగులోత్ శ్రీను, రావుల రఘు, ఎలబోయిన రాజు, కర్ల ఎలెందర్ రెడ్డి, గోసుల శ్రీనివాస్, గొంగళ్ళ కుమార్, యూత్ సభ్యులైన గడ్డం హరీష్, గొల్లూరి మహేష్, జోగు శివ, బొట్ల శివ, బొట్ల శ్రీకాంత్, జేరిపోతుల కార్తీక్, బొట్ల ప్రవీణ్, జోగు మధు, తాండ్ర జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. కాగా, నిరసన కారులపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిసింది.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ నగరంలోని శంభునిపేట లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009-2010 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. 15 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం వేడుకల్లో కలుసుకొని తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. తమకు పాఠాలను బోధించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ప్రస్తుతం చదువుకున్న విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారదాబాయి,



ఉపాధ్యాయులు.. బండ రవీందర్, పెరుమాండ్ల సాంబమూర్తి, భాస్కర్, రవీంద్రబాబు, తిరుపతి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాలను

# పరిశీలించిన వరంగల్ కలెక్టర్

**వరంగల్, మన చౌరాస్తా :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ మండలంలోని రామన్నపేట, ఖిలా వరంగల్ పరిధిలోని మల్లు స్వరాజ్యం కాలనీలు నీటమునిగిన నేపథ్యంలో కాలనీలలో చేస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కలెక్టర్ వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం ద్వారా అందించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రహదారులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రెవెన్యూ అధికారులు, ఎన్యుమరేటర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగ చేసుకోండి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ

**హనుమకొండ, మన చౌరాస్తా :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ నవంబర్ 15వ తేదీన శనివారం రోజున ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించతల పెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ వి బి నిర్మల గీతాంబా గారు తెలియజేశారు. వరంగల్ న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగింది. మొదటగా ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత న్యాయమూర్తులు, పోలీసు ఉన్నతాధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ నవంబర్, 152020 శనివారం రోజున నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులు కోర్టుల లో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం సాయి కుమార్, ఇతర న్యాయమూర్తులు, పోలీస్ ఉన్నతాధికారులు గిరి కుమార్ కలకోట, నరసయ్య, రవీందర్ రెడ్డి, యన్. వెంకటేష్ ఇతర పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు పాల్గొన్నారు.



# రాకపోకలు బంద్..!

## చీటకొడూరులో పూర్తిగా కొట్టుకుపోయిన కాజ్‌వే..

## చౌడారం మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇబ్బందులు



**జనగామ, మన చౌరాస్తా :** మూడు రోజు కింద కురిసిన మొంథా తుపాన్ ప్రభావం, చీటకోడూర్ డ్యామ్ గేట్లు ఎత్తి వాటర్ కిందికి వదలడంతో చీటకోడూర్ ఎస్సీకాలనీ కాలని వద్ద ఉన్న లో- లెవల్ కాజువే మంగళవారం పూర్తిగా కొట్టుకుపోయింది. కాజువే రెండు దిక్కుల పూర్తిగా ధ్వంసం కావడంతో ఆర్టీసీ బస్సులు, ఆటోలు పోవడం లేదు. కేవలం ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్తున్నాయి. కాజ్వే కొట్టుకుపోవడంతో చీటకొడూరు, చౌడారం, మరిగడి, లక్ష్మితండా, పత్తేషాపూర్ గ్రామాలు పలు తండాలకు రాకపోకలు నిలిపోయాయి. చౌడారం గ్రామంలో మోడల్ స్కూల్కు వెళ్లా బస్సులు నిలిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.









# మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో?

## రష్మిక ఇంట్రెస్టింగ్ కామెంట్

మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవాలని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది.

రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్స్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్‌బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉందని చిలిపిగా చెప్పింది. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించిందని అడగ్గా ది గర్ల్‌ఫ్రెండ్ మూవీయే అంటూ తెలిపింది.